# మనసులేని మరో మనిషి

## ద్విభాష్యం రాజేశ్వరరావు

''ఆనంద్! రంగు లేక పోయిన, అమోఘమయిన రుచి, సువాసన వు అమృతం ఏమిటో తెలుసా?''

''నాకు తెలీదు!''

''జిన్ బ్రదర్! జిన్! ఇది వుంటే నే 'స్కాచ్' నయినా కూడా ముట్టుకో నిరంతరం త్రాగుతున్నా దినదినానికీ ఏ కొత్త పదార్థం త్రాగుతున్నట్లే వుంటు సిప్ చేస్తుంటే ముక్కుకు తగిలే చక్క సువాసన .... ఓహ్! నేను చెప్పలే! అందుకే ఈవేళ ఇది 'ట్రై' చేసి చూ! మాటలు సాగిస్తూనే బాటిలు ఓపెన్ ఎదురుగా టేబిల్ మీద వున్న రెం గ్లాసుల్లోనూ సగంవరకూ నింపాడు రా తరువాత 'ఫ్రిజ్' 'తెరిచి' ఐస్‌క్యూబ్ తెచ్చి గ్లాసులో వడేశాడు. నేను ఒకవ అతని మాటలు వింటూనే అతని అంతా కలయ జూస్తున్నాను, క్రితం స అంటే సుమారు నాలుగు నెలల క్రి నేను రావ్‌ని ఒక పాత షిప్‌లో శాను కాని. ఈ సారి అతడు కాంట్ర మీద వచ్చిన ఈ షిప్ చాలా పెద్దది అ రూము అందం చూస్తే మతి పో టట్లుంది,

బిస్కెట్ కలర్ పెయింటుతో మె పోతున్న ఆ గది గోడలు చూస్తే క కున్ని తినెయ్యాలని పిస్తోంది, గోడ స్టీలు ఫ్రేములో చిగిరించిన అందమై ప్రకృతి దృశ్యాలు! గదిలో ఒక మూల టెలివిజన్ వుంది. దాని ప్రక్కనే వు జపాన్ ట్రాన్సిస్టరు పాశ్చాత్య సంగీ మంద్ర స్థాయిలో ఆలపిస్తోంది. న్న నిండా ఖరీదయిన కార్పెట్లు! అందమైన సోఫా సెట్లు! టెలివిజన్‌కు కొంచెం దూరంలో స్ప్రింగ్ బెడ్డు! దాని మీద ఫోమ్ పరుపు! పాశ్చాత్య చిత్ర కళా వైభవాని అతి సౌందర్యంగా సంతరించుకున్న రంగు రంగుల దుప్పటి! కిటికీలకు కర్టెన్లు! గదికి తూర్పు వైపున అద్దాల కిటికీ నుంచి దూరంగా టౌనులోని దీపాలు, షిప్ యార్డులోని 'వెల్డింగు వెలుగులుస్పష్టంగా గనుపిస్తున్నాయి. అప్పుడప్పుడు హార్బర్స్ నోస్ మీద లైటు హౌస్ వెల్తురు అద్దాల మీద అలవోకగా పడి, అంతలోనే మాయమవుతోంది! 'జిన్' కి మంచి' కాంబినేషన్ తెలుసా? పైనాపిల్ జ్యూస్! అచ్చమయిన మన తెలుగులో అనాస రసం అందుకే నేను సముద్రం మీదకు బయలుదేరేటపుడు కనీసం పది సీసాల అనాస రసం నాతో జాగ్రత పెడతాను. మళ్ళీ ఇలాటి బెర్తుమీద ఆగినపుడు ఖాళీ అయిన సీసాలు నింపుతూ వుంటును. మన సింహాచలం అనాస కాయలకు 'ఫెమటి అనుకుంటాను!''

''అవును! ఇంకా నీకు ఇండియా సంగతులు గుర్తున్నాయన్న మాట!'' చిన్నగా నవ్వుతూ అన్నాడు,

''జననీ జన్మభూమిశ్చ... అన్నారు! ఓడల మీద పై దేశములలో తిరుగుతున్నంత మాత్రన నా దేశాన్ని, నాభాషనీ మర్చి పోతానా! చూశావా? తెలుగెంత బాగా మాట్లాడు తున్నానో!''

ఔను అదే రావ్‌లోని ప్రత్యేకత! తెలుగు దేశం వదలి పైకి వెళ్ళి పోయిన తెలుగు వాళ్ళు సాధారణంగా కావలిసే వాళ్ళ 'ఏక్సెంటు' మార్చేసు కుంటారు. మరి కొంత మందికి అనుకోకుండానే మారి పోతుంది! ఏ మాత్రం మార్పు లేకుండా రావ్‌లా అతి సహజంగా తెలుగు మాట్లాడే వాళ్లు చాలా అరుదనుకుంటాను. రావ్ ఇప్పుడే పదకుండేళ్ళుగా విదేశీ షిప్పింగ్ సంస్థలలో పనిచేస్తునాడట అనతికాలంలోనే అతను 'ఛీఫ్ ఆఫీసరు' 'రేంక్' సంపాదించ గలిగాడట! ఎన్నో దేశములు తిరిగినట్లు ఎన్నో భాషలు నేర్చినట్లు చెప్పాడు. అయితే తెలుగు మాత్రం నూటికి నూరుపాళ్ళు తెలుగు నాడులో నివసించే వాడికిమల్లేనే మట్లాడే మాట్లాడుతాడు. నేను క్రితంసారి అతని కల్సినపుడు కూడా ఈ విషయం గుర్తించ గలిగాను, ''అదే రావ్! నీలో తమాషా ఇళ్ళుగా ఇండియ వదిలేసి తిరుగుతున్నా, నీలో రూపాయికి పదహారణాలు ఆంధ్రత్వం తొంగి చూస్తు వుంటుంది.'' సమాధానంగా రావ్ చిరునవ్వుతో 'జిన్'గ్లాసు నా వద్దకు తోశాడు గ్లాసు ఎత్తి రావ్ గ్లాసుకి టచ్ 'చేసి 'ఛీర్స్' అంటూ తీసుకున్నాన.

నిజమే! రావ్ చెప్పినట్లు 'జిన్' కి మంచి వాసన, రుచి వున్నాయి. నాకు త్రాగే అలవాటు లేదుకాని, మడికట్టుకొని కూర్చునే రకాన్ని మాత్రం కాదు! ఎపుడయినా సరదగా కంపెని కోసం తాగుతాను అంతే! ఇంతకు ముందు మా కంపెనీ పార్టీలో అయిదారు సార్లు ''రమ్'' త్రాగాను. కాని 'జిన్' తో పోలిస్తే అది రుచికే అందటం లేదు!

నేను మధ్య ప్రదేష్‌లోని ఒక మినరల్ సప్లయి కంపెనీలో పని చేస్తున్నాను. అంతకు ముందు కలకత్తా లోని ఒక కెమికల్ కంపెనీలో పని చేశాను. కలకత్తా లాటి పూళ్ళో చాలీ చాలని జీతపు రాళ్ళతో గడప లేక ఆ ఉద్యోగానికి రిజైనుచేసి ఆరేళ్ళ క్రితం ఈ కంపెనీలో తక్కువ కాలం లోనే నాకు మంచి గుర్తింపు గల్గింది. విదేశములనుండి రాక్ ఫాస్పేటు' వంటి ముడి వస్తువులు దిగుమతి చేసుకొని ఇండియాలో చిన్న చిన్న కంపెనీలకు సప్లయి చేస్తుండటమే మా పని! దిగుమతి అంతా మా దగ్గరగా వున్న ఈ

విశాఖపట్నం రేవు ద్వారానే జరుగుతుంది! నేను తెలుగువాణ్ణి అవటం వలన, సాధారణంగా ఓడ వచ్చినపుడల్లా నన్నే 'అన్‌లోడింగు'కు పంపిస్తూ వుంటారు. ఇక్కడకు వచ్చి కూలీలకు తగిన వరికరాలను సమకూర్చుకొని సాధ్యమయినంత తక్కువ కాలంలో దాన్ని షిప్పులోనుండి దించి 'వేగన్స్' తో మా 'గోడవున్' కి చేరవెయ్యాలి

క్రితంసారి 'అన్‌లోడింగు'కు వచ్చినపుడు నాకు 'రావ్'తో పరిచయమయింది. తెలుగువాడవటంవల్లా, ముఖ్యంగా సహృదయుడవటంవల్లా మా ఇద్దరికీ మధ్య ఇట్టే స్నేహం కలిసింది. 'లేబర్'ని పనిలో వుంచి నేను రావ్ గదిలో కూర్చునేవాడిని! కబుర్లతో మా మధ్య కాలం ఇట్టే దొర్లిపోయేది. 'రావ్' నాతో సహకరించి వాళ్ళ మనుషుల, సహాయం కూడా ఇవ్వటంవల్ల, 'అన్‌లోడింగు' చాలా మలువుగా జరిగిపోయింది. ఆ తరువాత మేమిద్దరం అయిదారు ఉత్తరాలు కూడా రాసుకున్నాం. మళ్ళీ విశాఖ రేవుకి మాకు 'ఫాస్పేటు' తీసుకొచ్చే షిప్పులో తానే ఛీఫ్ 'ఆఫీసరు'గా వస్తున్నట్లు ఉత్తరం వ్రాసేడు! మనం దానికి అవధుల్లేవు! 'రావ్' రాకతో ఈసారి నా కార్యక్రమ వరకూ తీరింది! ఎనిమిది దివాలున్నట్టే ఈ 'షిప్పు' ఈసారి అయిదు దివాల్లోనే పూర్తి అయిపోయింది! ఈ రాత్రి అంతా 'హేచెస్' లో వారగా వుండి పోయిన 'ఫాస్పేటు' బయటకు తీసేస్తే తెల్లవారే సరికి పని పూర్తి అయిపోయింది!

రేవు సాయంకాలం షిప్పు బయలుదేరి వెళ్ళిపోతుంది!!

"ఏమిటంతదీర్ఘంగాఆలోచిస్తున్నావ్?" రావ్ మాటలతో ఉలిక్కిపడ్డాను!!

"అబ్బే! ఏం లేదు! రేపు సాయంత్రం షిప్పు బయలుదేరుతుందిగా! మళ్ళీ మనం ఎన్నాళ్ళకు కల్సుకుంటామో!"

"ఆదా! నాలుగు నెలల్లో మనం కల్సుకుంటామనిగాని, కల్సుకోగలమని గాని అనుకున్నామా? అలాగే మరోసారి విశాఖ ట్రిప్ పడితే మళ్లీ త్వరలోనే కలుస్తాం"

రావ్‌ది అదోరకమయిన వింత వస్తత్వం! మనిషి ఏ విషయానికీ చలించినట్లు కనబడడు! అన్నిటినీ చాలా 'ఈజీ'గా తీసుకుంటాడు. బహుశః ఈరకమయిన ఉద్యోగం చేసే వాళ్ళకి ఈ వింత తత్వం అలవాటవుతుం దనుకుంటాను.

జిన్ గ్లాసు ఖాళీచేసి టేబిలు మీద వుంచాను.

"మరో 'పెగ్' వేసుకో!"

"వద్దురావ్! ఇప్పటికే ఆదోలా వుంది! ఇంకా ఎక్కువయితే తట్టుకోలేను! 'కంట్రోలు' తప్పడం నా కిష్టంలేదు! అన్నాను నవ్వుతూ.

"ఆల్ రైట్! ఈ విషయంలో మాత్రం నేనెవర్నీ బలవంత పెట్టను, ముఖ్యంగా అలవాటులేని వాళ్ళను! ఊఁ! ఈ సిగరెట్ తీసుకో!" అంటూ 'బెన్‌సన్' సిగరెట్టు పేకెట్టు నా ఎదరకు తోశాడు,

సిగరెట్టు తీసి ముట్టించాను!

"రావ్! ఒక్కసారి నేను 'డెక్' మీదకు వెళ్ళి పని ఎంతవరకూ పూర్తి చేశారో చూసి వస్తాను. రేపు ఉదయం ఆరు గంటలలోగా పని పూర్తి చేయి చదల్చుకున్నాను!"

రావ్ బాటిల్ గ్లాసులోకి ఒంపుతూ 'ఓకే! నువ్వెళ్లు! నేను మరో అరగంటలో క్రిందకు వస్తాను!' అన్నాడు

బూటు వేసు ముడేసుకుని రావ్‌రూంలో నుంచి బయటకు వచ్చాను! 'కారిడార్'లో అడుగు పెట్టే సరికి ఒక్కసారి సముద్రపు గాలి ముఖానికి కొట్టి గిలిగింతలు పెట్టింది! మెట్లు దిగి క్రిందకు వచ్చాను! 'సెకండు ఆఫీసరు' తన గదిలో పడుక్కొని 'నైట్ బల్బు' వెలుగులో ఎదో ఇంగ్లీషు నవల చదువుతూ ఆవులిస్తున్నాడు 'సైలర్స్' గదిలో నలుగురైదుగురు కేరింతలు కొడుతూ తూలుతూ పేకముక్కలాడుకుంటున్నారు నాఅడుగుల చప్పుడు విని ఒకసారి నావైపు చూసి భాషకు అందని ఒక వెర్రి నవ్వు నామీద పారేసి మళ్ళీ వాళ్ళ ఆటలో మునిగిపోయారు. త్వరితంగా అడుగులు వేసుకుంటూ 'డెక్' మీదకు వచ్చాను. అవతలి చివరనున్న 'ఇంజను రూము' లో చియ్యక్రాల మోత గాలిలో తేలి వస్తోంది! ముగ్గురు కళాసీలు 'బ్రష్‌పెట్టి 'డెక్' 'క్లీన్' చేస్తున్నారు షిప్ తిరిగి వెళ్ళిపోయే ముందు చేసే 'చెకింగ్'లో, స్టాఫ్ అంతా హడావుడిగా వుండటంవలన కాబోలు 'డెక్' మీద ఎక్కువగా మనుష్యులు లేరు,

వాచీ చూసుకున్నాను.

పదిగంటల ఇరవై నిమిషాలయింది!

ఆఖరి 'హేచ్' వద్దకు వెళ్ళి, లోనికి తొంగి చూశాను. లోపల 'లోడరు' పెద్దగా శబ్దం చేస్తూ 'ఫాస్పేటు ఇసుక'ను కుప్పగా పోస్తోంది. కూలీలందరూ మూలనున్న ఇసుకను బయటకు లాగి, ఆ కుప్ప మీద పోస్తున్నారు! అంతా కలిసి రెండు వందల టన్నులు వుండొచ్చు! ఉదయానికి పని పూర్తయిపోవచ్చు!

'డెక్' అవతలి చివర నిలబడి బీడీ కాల్చుకుంటున్న కూలీని పిల్చాను. అతను పరుగెత్తుకుంటూ నాదగ్గరకు వచ్చాడు.

'ఏం రామయ్యా! పని ఎంతవరకూ వచ్చింది?" అడిగాను.

'అయపోద్ది బాబూ! ఈ మాపులంతా పని చేస్తే తెల్లారేసరికి పూర్తయిపోద్ది! నిన్నటి మాపుల్లాగే కూస్త 'టీ' నీల్లు మాత్రం పోయించండి సామీ! "అన్నాడు వినయంగా.

"అలాగే రామయ్యా! ఈ రాత్రి పని లోకి ఎంత మందొచ్చారు?"

"ఇరవై ఎనమండుగురు కూలీలు, ఇద్దరు గేంగు మేస్త్రీలుమొత్తం ముప్పయి మందిమి!"

"బయట పాక హోటలు వుందిగా! అక్కడికెళ్ళి తలో రెండు కప్పులూ తీసు

## కృతజ్ఞత

డాక్టరుగారూ! మీకు నా ధన్యవాదాలు. మీకు ఆజన్మాంతం కృతజ్ఞుణ్ణి.

"ఎవరయ్యా నువ్వు? నేనెప్పుడూ నీకు వైద్యం చేసి నట్టులేదే!"

"లేదండి! మా బాబాయికి చేసేరు. ఆతని ఆస్తికి నేనే వారసుణ్ణి",

తోంది. ఉదయం నేను డబ్బిస్తానని చెప్పు! పని మాత్రం తెల్లవారే సరికి పూర్తిగా అయిపోవాలి!''

"అలాగే సామీ! తమదయ'' అంటూ త్వరితంగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు రామయ్య!

చేతిలోని సిగరెట్టు ఆఖరిదమ్ములాగేసి నీళ్ళల్లోకి విసిరేశాను. జేబులోని రుమాలు తీసి చెవులకు చుట్ట బెట్టాను. ఇంజను రూమున్న వైపు 'డెక్' చివరకు వచ్చాను. కాలు అంచుమీద వేసి ఎదుర దృశ్యం చూస్తూ నిలబడ్డాను, అక్కడ నుండి చూస్తూంటే విశాఖపట్నం దృశ్యం అతిరామణీయకంగా కనువిస్తోంది. డాల్ఫిన్స్‌నోస్ కొండ చీకట్లో పెద్ద భూతంలా వుంది! లైట్‌హౌస్ దీపం నోరుతెరుచుకొని ఆవులిస్తున్నట్లు క్షణం సేపు కన్పించి మాయమయిపోతోంది! లైట్‌హౌస్‌కు ప్రక్కగా వున్న ఎర్రని దీపాలు రెండూ రాక్షసుని కళ్ళల్లా భయంకరంగా మెరుస్తున్నాయి! 'షిప్‌యార్డు' లోని శబ్దాలు, 'వెల్డింగు' చేస్తున్న వెలుగులు, ఏదో మంత్రాలయంలో హోమాలు చేస్తున్నట్టు వుంది. ఒక వైపుగా టౌన్‌లోని దీపాలు తోరణాల్లా కనువిస్తున్నాయి, ఎత్తుగా గుట్టమీదవున్న 'సర్క్యూట్‌హౌస్' వెన్నముద్దలా వెలిగిపోతోంది! ఎడం ప్రక్కగావున్న ఎరువుల కంపెనీ 'యూరియా టవర్' మీదనుండి పొగలులేచి, రంగురంగుల దీపాలను చుట్ట బెట్టుకుంటూ ఆకాశంలోకి కదులుతున్నాయి బొగ్గు జట్టిదగ్గరవున్న ఓడలు నీటిమీద తేలుతున్న వెన్నెల పువ్వుల్లా వున్నాయి.

"ఏమిటి ఆనంద్? చాలా దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?"

ఉలిక్కిపడి వెనక్కు తిరిగి చూసేను. రావ్ చిన్నగా నవ్వుతూ నా ప్రక్కకు వచ్చిఅంచుమీదకూర్చున్నాడు. మామూలు 'డ్రెస్' తీసేసి 'నైట్‌గౌను' వేసుకున్న రావ్ ఇప్పుడు అతి సామాన్యంగా కనువిస్తున్నాడు. గాలికి రేగిన అతని జుత్తు అతని ముఖానికి వింత ఆకర్షణ కలిస్తోంది, కొంచెం 'డోస్' ఎక్కువయింది కాబోలు కళ్ళు రెండూ చింతనిప్పుల్లా వెలిగిపోతున్నాయి. "ఏముంది'విశాఖపట్నంరాత్రి సౌందర్యాన్ని చూస్తున్నాను ఇరుకైన రోడ్లు కంపుకొట్టే సందులు, మురికిపేటలు వీటన్నిటికీ సమానత్వాన్ని ప్రసాదించి చీకటి ముసుగేసింది! ఈ దీపాలతో విశాఖపట్నం ఎంత బాగుందో చూడు! అంచెలంచెలుగా ఎత్తులో బిల్డింగ్సు కట్టడంవలన బొమ్మల కొలువుకు దీపాలతో అలంకరించినట్లు వుంది!

రావ్ పెద్దగా శబ్దం చేస్తూ నవ్వేడు. 'నైట్‌గౌను' తాళ్ళు బిగించుకుంటూ అన్నాడు" ఆనంద్! మొత్తానికి నువ్వు సౌందర్యారాధకుడవే! ఉఁ! బాగుంది కానీయ్! ఇంకా వర్ణించు! వినాలని వుంది!''

'సౌందర్యాన్ని చూస్తే ఏ మనిషి చలించడు!'

"మిగిలిన వాళ్ళ సంగతి నాకు తెలుసు గాని, నేను మాత్రం సౌందర్యానికి తట్టుకోలేను. ముఖ్యంగా, అదీ, మనుష్యుల విషయంలో! అందమయిన ఆడవాళ్ళను నేను ప్రేమించలేను! వాళ్ళ అందాన్ని నాశనం చేసేయాలనిపిస్తుంది." మాట్లాడటం ఆపి సిగరెట్టు పొగపీల్చి గాలిలోకి విలాసంగా వదిలాడు రావు!

అతని మాటలు నాకు వింతగా తోచాయి!

ఓడల్లో తిరిగే వారికి ఒక్కొక్క సమయంలో రెండు మూడు నెలలవరకూ భూమి తగలక పోవటం వలన స్త్రీలు కన్పించక పోవచ్చు! అలా జరిగినపుడు వాళ్ళ యెడల, వాళ్ళ అందం యెడల ఆకర్షణ పెరగాలేకాని తరక్కూడదు! మరి రావులోని ఈ విచిత్రమయిన 'కాంప్లెక్స్' ఏమిటో నాకర్థంకాలేదు, ఏమీ మాట్లాడకుండా రావ్ వైపు అయోమయంగా చూశాను,

"ఆనంద్! ఆదిమానవుడిలో కేవలం హింసాత్మక ప్రవృత్తి ఎక్కువగా వుండేది, నాగరికత పెరిగి మనలో ఇన్ని మార్పులొచ్చినా. ఆ హింసాత్మక ప్రవృత్తి తగ్గింది కాని పూర్తిగా మాత్రం మనలో నుండి పోలేదు! అనాటి మానవుని అంశ ఇంకా మనల్ని వెన్నాడుతూనే వుంది! ఏమంటావ్?"

రావ్ ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకు చెప్తున్నాడో నాకర్థంకాలేదు! అయోమయంగా తల వంకించాను, రావ్ తన ధోరణిలో మాటలుసాగించాడు. "ఎంతో సౌమ్యంగా వుండే మనుష్యులు, అమాయకంగా వుండే వ్యక్తులు, హఠాత్తుగా ఎవరినో గాయపరచారనో, చంపారనో మనం వింటూ వుంటాం. దానికి కారణం ఏమిటయివుంటుంది?''

ఈప్రశ్న నన్ను కాస్త తికమక పెట్టింది. రావ్ ప్రతి విషయాన్నీ తేలిగ్గా తీసిపారేసే మనిషనే అనుకున్నాను కాని అతనిలో ఈ విధమయిన యోచనాశక్తి వుంటుందని నేనూహించలేదు!

కొంతసేపు ఆలోచించి చివరకు అన్నాను. "ఏముంది? తాత్కాలికమయిన కోపం, ఆవేశం మనిషిని ఆలోచించనివ్వవు! అకదుకే అలాటివి జరుగుతాయి!"

"కేవలం తాత్కాలికమయిన ఆవేశమే నాటికి కారణమయితే మరి పగబట్టి సాధించి, చంపి, కసి తీర్చుకునే వ్యక్తుల సంగతి ఏమిటి."

"అది ఆ మనుష్యులలోని క్రూరత్వం కావొచ్చు!''

నా సమాధానం రావ్‌కు అట్టే రుచించినట్లు లేదు! కాదన్నట్టుగా తలవంకించాడు!

"ప్రతి మనిషిలోనూ హింసాత్మక ప్రవృత్తి దాంచి వుంటుంది, అవకాశం వచ్చినపుడు అది బయట పడుతుంది. అయితే అది బయట పడటానికి సంవత్సరాలు పట్టొచ్చు! లేదా ఒక్కొక్క మనిషి జీవితంలో అసలు ఆ ప్రవృత్తి బయటకు రావటానికి అవకాశం లభించకపోవచ్చు! గాంధీగారి లాటి వాళ్ళకయినా ఎవరినయినా 'మర్డర్' చేయాలనీ, తీవ్రంగా బాధించాలనో 'ఒక విధమయిన కోరిక అంతర్గతంగా వుండవచ్చు! అది పరిస్థితుల మధ్య, వాళ్లు ఆచరించే విధానాల మధ్య బయటకు రాకపోయి వుండొచ్చు! అంత మాత్రాన వాళ్ళలో హింసాత్మక ప్రవృత్తి లేదని మనం ఖచ్చితంగా చెప్పవేం!" మాటలు ఆపి ఊపిరి పీల్చుకున్నాడు రావ్!

నేనేం మాట్లాడకుండా చెవు లప్పగించి వింటున్నాను

"ఎంతో లేత వయసులో వున్న విద్యార్థులు. కాని తరానికి పూలబాట వేయవలసిన యువకులు ఇంకా పూర్తిగా జీవితంలో అడుగుపెట్టి ఒడుదుడుకులు చూడకుండానే బస్సులు తగలబెట్టడం, మనుషులు ప్రయాణించే రైళ్ళమీద రాళ్లు రువ్వటం లాంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మనం పేపర్లో చూస్తున్నాం! అలా ప్రవర్తించేవాళ్ళందరూ చెడ్డవాళ్లే అని చెప్పలేం! చెడ్డవాళ్లు కానక్కరలేదు! ఎంతో మంచి మనిషికూడా సమూహంతో కలిశాక దౌర్జన్యంగా ప్రవర్తించటం కూడా మనకు సామాన్యంగా కనిపిస్తూ వుంటుంది! అంటే అతనిలో నిద్రాణమయి వున్న హింసా ప్రవృత్తి సమూహపు అండ చూసుకొని బయటపడిందన్నమాట! ఇలాటి విషయాలు ఇండియాలోనే కాదు విదేశాలలో కూడా జరుగుతున్నాయి. అలాటి ప్రవృత్తే మనిషి చేత సౌందర్యాన్ని నాశనంచేయిస్తోంది!"

"ఏమో! నువ్వు మాట్లాడుతున్నది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ప్రతి మనిషిలోనూ హింస దాగి వుంటుందంటే నేను నమ్మలేను!"

సమాధానంగా చిరునవ్వు నవ్వాడు రావ్! సిగరెట్టు ఆఖరి దమ్ము లాగి నీళ్ళల్లోకి గిరవాటేశాడు.

"ఆనంద్! నీకూ, నాకూ ఇంతో అంతో పరిచయముంది! మన సంస్కృతులలో కొంత కలయిక వుండటం వలన కాబోలు తక్కువ కాలంలోనే బాగా దగ్గరయ్యాం! నా ప్రవృత్తి నీకు ఈపాటికి కొంత అర్థమయ్యే వుంటుంది. నేను ఎలాటి మనిషినని నీ అభిప్రాయం?"

ఈ ప్రశ్న సూటిగా అడిగేసరికి చాలా అయోమయావస్థలో పడ్డాను. ఎదుటి మనిషిమీద సదభిప్రాయం వున్నా ముఖంమీద ఎలా చెప్పటమో నాకు సరిగా తెలీదు!

కొంతసేపు పరుకొని అన్నాను: "నాకు తెలిసినంతవరకూ నువ్వు మంచివాడివే. నువ్వొక 'సబార్డినేట్' మీద కేకలు వెయటం, పరుషంగా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదు! మీస్టాఫ్‌ని నీ గురించి అడిగితే 'దేవుళ్లాటి మనిషి' అంటారు!"

"సరే! నేనొక హత్య చేశానంటే నమ్మగలవా?

"లేదు! 'జోక్' చేస్తున్నావనుకుంటాను." చిన్నగా నవ్వుతూ అన్నాను.

"జోక్ కాదు! నిజంగానే హత్య చేశాను! కారణం లేకుండా అనవసరంగా చేశాను!"

రావ్ గంభీరంగా అన్నాడు.

దెబ్బ తిన్నట్లు అతనివైపు చూసేను.

అవతల 'ఆయిల్ బెర్తు' మీద వున్న షిప్ భయంకరంగా కూత పెట్టింది.

"నీకో సంఘటన చెప్తాను విను!" అంటూ రావ్ ప్రారంభించేడు. నేను ఆత్రంగా రావ్‌వైపు చూశాను. సుమారు ఎనిమిదేళ్ళ క్రితం...డిశెంబరు నెలలో అనుకుంటాను, ఒక ఆయిల్ షిప్పుతో కలకత్తా వచ్చాను, అప్పటికింకా నేను ఆఫీసర్ రేంక్ చేరుకోలేదు. సాధారణంగా షిప్ బెర్తుకు చేరిందంటే చాలు, మా వాళ్లందరూ షావుమీద వడతారు. ఎవరి సరదాలు వాళ్లు తీర్చుకుంటారు! అడ్డమయిన ఆడవాళ్ళకోసం ఎంత డబ్బైనా తగలేస్తారు! నెలల తరబడి భూమికి అందకుండా నీటిమీదే వుండిపోవటం వలన ఆ విధమయిన ఆత్రుత వుండటం కూడా సహజమే!

ఆ వేళతో మా షిప్ ఆన్‌లోడింగు పూర్తయిపోయింది, ఆ సాయంత్రమే మేము తిరిగి బయలు దేరవలసి వుంది. కాని సముద్రం మీద తుఫాను పట్టటం వలన మేం పోర్టు వదిలి సముద్రం మీదకు వెళ్ళటానికి 'క్లియరెన్సు' దొరకలేదు. అందువలన ఆ రాత్రికూడా బెర్తు మీదే వుండి పోవలసి వచ్చింది. ఆ సాయంత్రం నుండీ వాన ప్రారంభమయింది. రాత్రి తొమ్మిది గంటలయ్యాక భోజనం చేసి షావులోకి బయలుదేరాను. ఆ రాత్రి ఎవరో ఒక స్త్రీతో గడపాలన్న కోరిక నాలో ఉధృతముంది. టాక్సీలో మోతీలాల్ నెహ్రూ స్ట్రీట్ ప్రాంతానికి వెళ్ళాను. అక్కడ మొదటి సందు దగ్గర టాక్సీ దిగిపోయాను. సందులోపలికి నడుచుకుంటూ వెళ్ళాను. సందు చివరన ఒక డాబా ఇల్లుకది! బయట కిటికీలోనుంచి చూస్తే లోపల మంచం మీద పడుకొని విలాసంగా పుస్తకం చదువుకుంటున్న ఒక యువతి కన్పించింది. ఆమె అందానికి ముగ్ధుడనయి, కిటికీ వార చీకటో నిలబడి ఆమెను చూస్తూ చాలాసేపు వుండిపోయాను!

పరికించి చూస్తే ఆ ఇంట్లో ఇంకెవరూ వున్నట్టు కన్పించలేదు! ఆమెను చూస్తుంటే నన్నేదో పిశాచం ఆవరించింది. మెల్లగా తలుపు తోశాను. శబ్దం లేకుండా తలుపులు తెరుచుకున్నాయి, మెల్లగా లోనికి వెళ్ళి తలుపులు గడియ పెట్టాను. కిటికీ తలుపులు మూస్తుంటే ఆ శబ్దానికి ఉలిక్కిపడి ఆమె నన్ను చూసింది, ఒక్క ఉదుటన ఆమె మీద పడి నోరు మూసేశాను. అరిస్తే చంపేస్తానని బెదిరించాను బిత్తరపోయిన కళ్లతో నావైపు చూస్తూ నా పట్టు వదిలించుకోవటానికి పెనుగులాడింది కొంతసేపు పెనుగులాడి ఇక లాభం లేదని గ్రహించి లొంగిపోయింది ఆమె అతిలోక సౌందర్యవతిలా వుంది. నా జీవితంలో అంత సుందరమయిన స్త్రీని నేనెక్కడా చూడలేదు. ఆమెను చూస్తున్నకొద్దీ నాకు మతిపోయింది. నేనెందుకక్కడికి వచ్చానో కూడా మరిచిపోయాను. ఆ సౌందర్యానికి ఉక్కిరిబిక్కిరి అయి, తట్టుకోలేకపోయాను. ఆమె ముఖాన్ని నా బలమైన చేతుల్లోకి తీసుకొని నలిపేశాను. ఆమె శరీరం అందినచోటల్లా మోటుగా కొరికి గాయపరిచాను. ఆఖరున ఆమె సుకుమారమయిన శంఖంలాటి మెడను నా రెండు చేతులమధ్యా ఇరికించి గట్టిగా నొక్కేశాను కొంతసేపు గింజుకుని తరువాత ఆమె మెడ ప్రక్కకు వేలాడేసింది! తోటకూర కాడలా మంచం మీద వాలిపోయింది! అందమయిన ఆమె ముఖం నా రాక్షస చేతుల్లో చిత్రవధ అయిపోయింది. చలనరహితంగా మంచం మీద పడివున్న ఆమె వైపు చూస్తూ రెండు నిమిషాలు వుండిపోయాను, అప్పటికి నేను చేసిన పని నాకర్థమయింది. గాబరాగా లేచి తలుపు గడియ తీసుకొని రోడ్డుమీదకు ఉరికాను. త్వరితంగా నడుచుకుంటూ రోడ్డు చివర చేరుకొని ఏదో



టాక్సీ పోతుంటే ఆపి అందులో కూల బడ్డాను-తరువాత రెండుమూడు టాక్సీలు మారి 'బెర్తు'కు చేరుకున్నాను.

ఆ హత్య నేను కావాలని చేయక పోయినా ఆ దారుణ కృత్యం చేస్తూంటే నాకేదో ఆనందమనిపించింది. తరువాత ఆ విషయం తల్చుకొని బాధపడని దినం లేదు! ఆ మరుసటి దినమే మాషిప్ బెర్తు వదిలి వెళ్ళిపోవటం వలన నేను పట్టుబడే అవకాశం లేకపోయింది! ఇప్పుడు చెప్పు అనంత్! దీనికి కారణం ఏమిటి?''

నాకు రెండు నిమిషాలు నోట మాట పెగల్లేదు.

నా మెదడులో తీవ్రమయిన సంఘర్షణ ఆరంభమయింది!

సుమారు ఎనిమిదేళ్ళ క్రితం....డిసెంబరు నెలలో ... మోతీలాల్ నెహ్రూ స్ట్రీట్ దగ్గర....మొదటిసందు ... ఇవే మాటలు నా చెవుల్లో గింగురుమంటూ సుడులు చుట్టి తిరుగుతున్నాయి. మెల్లగా రావు వైపు తల తిప్పి చూశాను. అతను వైట్ హౌస్ వేపు చూస్తున్నాడు. మెల్లగా లేచి నించున్నాను. నాకు తెలియకుండానే నా చేతి వేళ్లు ఇనప మేకుల్లా బిగుసుకున్నాయి. నిశ్శబ్దంగా అతని వైపు అడుగు వేశాను. వెనుకనుండి నా బలమయిన చేతివేళ్లు అతని కంఠాన్ని గట్టిగా బిగించాయి! గట్టిగా పెనుగులాడాడు రావు! కాని నా పట్టు ఏ మాత్రం సడలలేదు. రెండు నిమిషాల్లో అతని కంఠం నా చేతుల మధ్య నలిగిపోయింది. అతని మూల్గు ఇంజను చప్పుడులో కలిసిపోయింది. చేతులు సడలించి రావ్ శరీరాన్ని జాగ్రత్తగా డెక్‌మీద వదిలేశాను. వెనక్కు తిరిగి ఇటూ అటూ కలయజూశాను. 'డెక్' మీద మనుష్యులెవరూ లేరు. ప్రక్కనే 'డెక్' మీద పడివున్న ఇనుప గొలుసు తీసి రావ్ మెడ చుట్టూ త్వరగా రెండు రౌండ్లు తిప్పి గొలుసు చివర ప్రక్కనున్న ఇనుప గుండుకు తగిల్చాను. అతని శరీరాన్ని బలంగా నీటిలోకి తోసేశాను. ఇనుపగుండుతో సహా రావ్ శరీరం నీటిలో పడిపోయింది. ఆ శబ్దం షిప్‌యార్డునుండి వస్తున్న సమ్మెటల శబ్దంతో కలిసిపోయింది.

ముఖానికి పట్టిన చెమటను అరిచేతితో అద్దుకున్నాను. ఒడలంతా భయంతో కంపించి పోతోంది! దడదడ కొట్టుకుంటున్న గుండెల్ని దిక్కబట్టుకొని, గబగబా నడిచి 'హేచ్' వద్దకు వచ్చాను. లోపల లోడరు రాక్షసిలా శబ్దం చేస్తూ 'రాక్ ఫాస్పేటు'ను కుప్ప పెడుతోంది

(ఈ కథలోని పాత్రలు సంఘటనలు కేవలం కల్పితం).